

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 16 మార్చి 2024






## ప్రజాగళం సభ... చరిత్ర సృష్టించే సభ

* దుర్మార్గ పాలనను ఇంటికి పంపే సభ ఇది
* ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా కూటమి ప్రభుత్వ పాలన
* రాష్ట్రానికి త్వరలో మంచి రోజులు రానున్నాయి
* బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి సభను విజయవంతం చేయండి
* బొప్పూడి సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వేదికగా జనసేన, టీడీపీ, బీజేపీ సంయుక్తంగా నిర్వహించనున్న ప్రజాగళం సభ చరిత్ర సృష్టించే సభ అవుతుంది అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. దుర్మార్గ పాలనను ఇంటికి పంపేందుకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి ఆశీర్వాదంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ చంద్రబాబు నాయుడు గారు నాయకత్వంలో జరగబోతున్న సభ ఇది అన్నారు. ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా, ప్రతి తెలుగువాడు గర్వపడే విధంగా శ్రీ మోదీ గారి నాయకత్వంలో కూటమి పాలన ఉంటుందన్నారు. రాష్ట్రానికి మేలు జరుగుతుందని తెలిపారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం బొప్పూడి సభా ప్రాంగణం వద్ద టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అచ్చెన్నాయుడు గారు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ వినోద్ తావడే గార్లతో నాయకులతో కలసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభా ప్రాంగణం, వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్న గ్యాలరీలు, అగ్ర నాయకత్వం కోసం ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ల పనులు పరిశీలించారు. అనంతరం శ్రీ మనోహర్ గారు మాటాడుతూ..''జూన్ 5వ తేదీ 2022న శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై మాట్లాడుతూ మూడు ఆప్షన్లు పెట్టారు. అందులో మొదటి ఆప్షన్ జనసేన, టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేయడం. అది రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా శ్రేయస్సుకి ఉపయోగపడుతుందన్న ఆయన కోరిక ఈ రోజు నిజమవుతోంది. 17వ తేదీన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు స్వయంగా ఈ సభకు విచ్చేయనున్నారు. శ్రీ మోదీ గారి నాయకత్వంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయి. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి, పరిశ్రమలు వస్తాయి, యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయన్న ఆకాంక్షతో ముందుకు వెళ్తున్నాం. ఈ సభకు బ్రహ్మాండంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రేపటి రోజున ఎన్నికల కోడ్ వస్తుంది. ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను అధిగమించి ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలి. ఈ ప్రభుత్వాన్ని మార్చేందుకు సిద్ధమైన ప్రతి ఒక్కరు సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. గత ఐదేళ్లలో ఈ ప్రభుత్వం విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసింది. ఈ దుష్ట పాలనకు సంబంధించిన ప్రతి సమాచారం ప్రధాన మంత్రి గారి వద్ద ఉంది. రాష్ట్రం గురించి ఆయనకు ఆవేదన ఉంది. ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి చేయాలన్న ఆకాంక్ష ఉంది. రేపటి సభలో ప్రతి అంశాన్ని శ్రీ మోదీ గారు ప్రస్తావిస్తారు" అన్నారు.

* రేపటితో రాష్ట్రానికి పట్టిన శని వదిలి పోతుంది : శ్రీ అచ్చెన్నాయుడు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ.. "చిలకలూరుపేట వేదికగా జరగనున్న సభకు ప్రజాగళం అని నామకరణం చేశాము. పొత్తుల తర్వాత మూడు పార్టీలు కలసి ఏర్పాటు చేసుకున్న సభ ఇది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పెట్టుకున్న పొత్తు ఇది. ఈ పొత్తును ఐదు కోట్ల ఆంధ్రులు ఆశీర్వదించాలి. గత ఐదేళ్లుగా ఈ దుర్మార్గ ముఖ్యమంత్రి పాలనలో ప్రజలు ఇబ్బందిపడ్డారు. ప్రజాస్వామ్యయుతంగా వచ్చిన హక్కులు కోల్పోయారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల కోడ్ వస్తే రాష్ట్రానికి పట్టిన శని వదిలిపోతుంది. ఐదు కోట్ల మంది ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే అవకాశం వస్తుంది. ప్రజాస్వామ్యం పునరుజ్జీవం అవుతుంది. రాబోయే ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి" అన్నారు.

* ప్రజాగళం వైసీపీ పాలిట గరళం : శ్రీ పాతూరి నాగభూషణం



బీజేపీ నాయకులు శ్రీ పాతూరి నాగభూషణం గారు మాట్లాడుతూ.. "రాష్ట్రంలో అరాచక పాలనను రూపు మాపేందుకు పొత్తుకు వెళ్లాం. బీజేపీ రాజనీతి, దేశ సమగ్రత కోసం పని చేస్తుంది. 400 పార్లమెంట్ స్థానాలు, రాష్ట్రంలో 165 అసెంబ్లీ స్థానాలు లక్ష్యంగా జరుగుతున్న మొట్టమొదటి సభ ఇది. ప్రజాగళం సభ వైసీపీకి గరళంగా మారడం ఖాయం. సభను ప్రజలంతా విజయవంతం చేయాలి అని అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యేలు శ్రీ నిమ్మల రామానాయుడు, శ్రీమతి ఉండవల్లి శ్రీదేవి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యక్రమాల విభాగం కన్వీనర్ శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్, గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు నగర అధ్యక్షులు శ్రీ నేరెళ్ల సురేష్, టీడీపీ నేతలు శ్రీ టీడీ జనార్ధన్, శ్రీ పెందుర్తి వెంకటేష్, శ్రీ నాదెండ్ల పట్టాభి, బీజేపీ నాయకులు శ్రీ మధుకర్, శ్రీమతి యామిని, మూడు పార్టీల రాష్ట్ర, జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: హైదరాబాద్, జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ దస్పల్లా హోటల్లో తెలంగాణ రాష్ట్ర నాయకులు ఘనంగా ఆవిర్భావ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్.కె సాగర్ మరియు జనసేన పోలిట్బ్యూరో సభ్యులు అర్హం ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కె సాగర్ జనసేన పార్టీ నాయకులకు, వీరమహిళలకు, జనసైనికులకు 11వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 ఆవిర్భావ సభ తెలంగాణలో జరుపుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని చూసి వారి భావజాలం నచ్చి జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. తన చిన్నతనంలో తరచూ ఒక మాట వినేవాణ్ణి అని, ప్రజలకు కష్టం వస్తే ఆదుకోవడానికి అన్నలు వస్తారు అని చెప్పుండే వారు కానీ ఇప్పుడు కష్టం వస్తే తీర్చడానికి అన్నలు లేరు కానీ ప్రజలకు కష్టం వస్తే తీర్చడానికి పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఆయన భావజాలంతో ఉన్న జనసైనికులు ఉన్నారు అని అన్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి ఇలాంటి సభలు భవిష్యత్తులో జరుపుకుందాం అన్నారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ కోసం పండించిన రెండు పాటలను ఆర్.కె సాగర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ దామోదర్ రెడ్డి వివిధ నియోజకవర్గ ఇంచార్జిలు మాధవ రెడ్డి, రామకృష్ణ, నందగిరి సతీష్, మాయ రమేష్, నగేష్, పృథ్వి, తగరపు శ్రీనివాస్, రామలింగం తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు సురేష్ రెడ్డి, పరవేక్షణ సభ్యులు లిఖిత మరియు ముఖ్య నాయకులు ఆబీద్, రావుల మధు, సాంబ శివ, పెంటల మహేష్, ఉదయ్ రెడ్డి వీరమహిళలు, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు మరియు జనసైకులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరికలు




శతఘ్ని న్యూస్: పొన్నూరు నియోజకవర్గం చింతలపూడి గ్రామ వాస్తవ్యులు మాదాసు అప్పారావు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో జనసేన పార్టీలో చేరటం జరిగింది. జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు, గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ ల సమక్షంలో మాదాసు అప్పారావుతో భారీ సంఖ్యలో వచ్చిన నాయకులు, కార్యకర్తలకు మెడలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. గతంలో వీరు అందరూ అధికార పార్టీ వైసిపిలో ప్రధాన భూమిక పోషించిన వారు ఇప్పుడు వీరు అందరూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేనపార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, మేకల రామయ్య యాదవ్, అప్పారావు, సూర్య, పొన్నూరు టౌన్ అధ్యక్షులు కరిముల్లా, పొన్నూరు మండల అధ్యక్షులు నాగిశెట్టి సుబ్బారావు, చేబ్రోలు మండల అధ్యక్షులు చందు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 16 మార్చి 2024




## మరో రెండు కుటుంబాలను ఆదుకున్న జనసేన క్రియాశీలక సభ్యత్వ భీమా



శతఘ్ని న్యూస్: మంగళగిరి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ఇచ్చాపురం మున్సిపాలిటీకు చెందిన కత్తుల శంకర్ (26) ప్రమాదవశాత్తూ బైక్ ప్రమాదంలో మరణించడం జరిగింది. అతని యొక్క భార్య కత్తుల ధనలక్ష్మి గారికి 5 లక్షల చెక్కు మరియు సోంపేట మండలం ఇసుకలపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు గంట జనార్దన్(46) సముద్రవేటకు వెళ్తూ బోటు ప్రమాదంలో మరణించడం జరిగింది. అతని భార్య అయిన గంట నూకమ్మ గారికి 5 లక్షల రూపాయల చెక్కును జనసేన పార్టీ కార్యాలయంలో మంగళగిరిలో జనసేనపార్టీ పీఏసీ సభ్యులు శ్రీ కొణిదెల నాగేంద్రబాబు చేతుల మీదుగా ఇచ్చాపురం ఇంచార్జ్ దాసరి రాజు గారి సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ప్రమాద వశాత్తూ ఆ కుటుంబాలు మగ దక్షతను కోల్పోవడం వల్ల వారు ఆర్ధికం గా ఆదుకొనే వారు ఎవరు లేకుండా పోయారు అటువంటి పరిస్థితుల్లో జనసేన పార్టీ వారికి ఆదుకుంది అని,పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు. అలాగే పార్టీ దృష్టికి తీసుకెళ్లి ఈ చెక్కులు వారికి రావడానికి అవసరమైన పత్రాలు సమకూర్చిన కృషి చేసిన ఇచ్చాపురం ఇంఛార్జి దాసరి రాజు, బైపల్లి ఈశ్వర్ రావు, అనపాన దుర్యోధన లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి రాజు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇచ్చాపురం నియోజకవర్గంలో ఇది 5వ చెక్కు అని, జనసేన క్రియాశీలక సభ్యత్వ భీమా పేదల పాలిట వరంగా మారింది అని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు క్రియాశీలక భీమా ప్రారంభించినటువంటి జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైపల్లి ఈశ్వర్ రావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దుగాన దివాకర్, మున్సిపాలిటీ వార్డ్ ఇంఛార్జి రోకళ్ళ భాస్కర్, కొర్లాం జనసేన యువ నాయకుడు చందు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో మహిళా శక్తి

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం, జనసేన–తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళల కోసం అందించే పథకాలను గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వివరించే ప్రణాళికలో భాగంగా మహిళా శక్తి కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన–టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి నుండి ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి ప్రొఫెషనల్ అధ్యక్షురాలు తేజస్విని హాజరవగా, జనసేన పార్టీ నుండి కళ్యాణదుర్గం నియోజకవర్గం వీర మహిళల ఇంచార్జ్ షేక్ తార, కళ్యాణదుర్గం మండల వీర మహిళల ఇంచార్జ్ మమత, కళ్యాణదుర్గం టౌన్ వీర మహిళల ఇంచార్జ్ కల్పన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన–టిడిపి వీరమహిళలు, ఆడపడుచులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## బీజేపీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు




శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపన ఫౌండేషన్ అధినేత గారపాటి సీతారామాంజనేయ (తపన) చౌదిరి ఆధ్వర్యంలో క్రాంతి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు పాల్గొన్నారు.

## పోలవరంలో విస్తృత స్థాయి సమావేశం

శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి అత్యవసర సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ ఇంచార్జ్ బోరగం శ్రీనివాస్ మాట్లాడుతూ పోలవరం అసెంబ్లీ సీటు జనసేన చిర్రి బాలరాజుకి కేటాయించడం జరిగిందని ఈ సభా ముఖంగా అయన తెలియజేసారు. జనసేన–టీడీపీ కార్యకర్తలు అందరూ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి మన అధినాయకులకు బహుమతి ఇవ్వాలని సూచించారు. పోలవరం అభ్యర్థి విషయం లో జరిగే తప్పుడు ప్రచారాలని నమ్మవద్దని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ చిర్రి బాలరాజు ప్రసంగిస్తూ ఈ అత్యవసర సమావేశం అసెంబ్లీ అభ్యర్థి విషయంలో ప్రత్యర్ధుల గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయి అని అన్నారు. పోలవరం అసెంబ్లీ అభ్యర్థిపై వచ్చే తప్పుడు విష ప్రచారాలను నమ్మవద్దని, అధికార పార్టీ చేస్తున్న ఈ ప్రచారాలని జనసైనికులు టీడీపీ నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పోలవరం నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి 50 వేల నుండి 60 వేల భారీ మెజారిటీతో గెలిపించాలని తెలియజేసారు. ఈ సారి మనం కొట్టె దెబ్బకి వైసిపిపార్టీ 2029 ఎలక్షన్స్ లోకి రావాలంటే భయపడే విధంగా ఉండాలని అయన తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కారాటం సాయి గారు ప్రసంగిస్తూ పోలవరం నియోజకవర్గం అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయించడం జరిగిందని. ఈరోజు జరిగిన ఐవిఆరెస్ కాల్ సర్వే తప్పుడు సమాచారాన్ని ఎవ్వరు నమ్మవద్దని ఒక్క ఓటమితో భూస్థాపితం అయిన పార్టీలు ఉన్నాయి. పదేళ్లుగా ఓటములను ఎదుర్కొంటూ అవమానాలను భరిస్తూ నిలబడ్డ ఏకైక పార్టీ జనసేన. మన ఆవేదన ఆవేశంతో కూడుకున్న ఆలోచనలతో నిర్ణయాలతో పార్టీని ఇబ్బంది పెట్టకండి. ప్రత్యర్ధుల కుట్రలను చేదిస్తూ ఎత్తుకు పైఎత్తులు వేస్తూ తన రెక్కల కష్టంతో పార్టీని నడిపిస్తున్న జనసేనుడికి అండగా నిలబడదాం. జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ మాట్లాడుతూ ఇరు పార్టీ నాయకులు కార్యకర్తలు మనమందరం కలిసి ముందుకు వెళ్లాలని, మన ఉమ్మడి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. పోలవరం నియోజకవర్గం జనసేన–తెలుగుదేశం శ్రేణులకు విజ్ఞప్తి! అసలు పోటీలో లేని అభ్యర్థుల పేరు మీద నకిలీ ఐవిఆరెస్ కాల్స్ వస్తున్నాయి. ఈ విషయం పై ఎవరూ ఆందోళన చెందవద్దు. మనకు ఇంతవరకు తెలియని అభ్యర్థుల పేరు మీద కాల్ వస్తే మీ నోటా కి నొక్కండి! అని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం టీడీపీ జనసేన ఏడు మండల నాయకులు, వీరమహిళలు, జనసైనికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 16 మార్చి 2024





## వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ



శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గం: గుంతకల్ పట్టణం, స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు నిరుపేదలకు జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జనసేన శ్రేణులతో కలిసి శ్రీ వాసగిరి మణికంఠ గారు ముఖ్యఅతిథిగా రాయదుర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ మంజునాథ గౌడ గారి చేతుల మీదుగా అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదవాడి ఆకలి మంటల్లో నుండి పుట్టిన నిస్వార్ధమైన పార్టీ జనసేన పార్టీ అని, గొప్ప ఆశయాలు, సిద్ధాంతాలతో శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించి నవ సమాజ స్థాపనకు ఎంతో కృషి చేస్తున్నారని, సామాన్యుల పక్షాన నిలుస్తూ తన అద్భుతమైనటువంటి పోరాటపటిమతో ఎన్నో ప్రజా సమస్యలన్నీ తీరుస్తూ ముఖ్యంగా యువతను రాజకీయాల వైపు ఆకర్షితుల్ని చేసి, సామాజిక బాధ్యతతో నడవడంలో ముఖ్య పాత్ర వహిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వాన్ని బలపరచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ ముందుకు వెళ్తామని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ, గాజుల రాఘవేంద్ర, కసాపురం నందా, కత్తుల వీధి అంజి, అఖిల్ రాయల్, రమేష్ రాజ్, అమర్, మంజునాథ్, ఆటో కృష్ణ, సూరి, పరశురాం, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తగరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: హుస్నాబాద్, జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తగరపు శ్రీనివాస్ జనసేన జెండా ఆవిష్కరించి, మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను బలంగా తీసుకెళ్లాలని, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ మరియు హుస్నాబాద్ మండల అధ్యక్షుడు మల్లెల సంతోష్ ఉపాధ్యక్షుడు కొలుగూరి అనిల్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు గుండా సాయి చంద్, నేవూరి పవన్, మోరె శ్రీకాంత్, బుర్ర అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యర్రబాలెంలో ఘనంగా జనసేనపార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు సూచనల మేరకు జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యర్రబాలెం జనసేన పార్టీ అధ్యక్షులు లేళ్ళ సాయి నందన్ ఆధ్వర్యంలో గ్రామంలోని 60 మందికి పైగా పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జాం కిట్లను (ప్యాడ్, పెన్స్, స్కేల్, పెన్సిల్, ఎరేసర్, షర్పనర్) పంపిణీ చేసి, కేక్ కట్ చేయడం జరిగింది. నాయకులు వారి అనుభవాలను పంచుకొని,మీరు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదించి ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రాబోయే రోజుల్లో బహుమతులు అందచేస్తాం అని తెలిపి విద్యార్థులందరికీ ఆల్ ద బెస్ట్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళ ప్రధానకార్యదర్శి ఆకుల జయసత్య, జనసేన మండల కార్యదర్శులు శిక నీలంబరం, కోలా భాగ్యరావు, గ్రామ ఉపాధ్యక్షులు పూర్ణ, కమిటీ సభ్యులు ఆళ్ల రాంబాబు, ఉయ్యాల రోశయ్య, గ్రామ మహిళ కోఆర్డినేటర్ దులిపూడి పావణి, బందారు రాజేశ్వరి, టీడీపీ గ్రామ అధ్యక్షులు నీలం అంకారావు, కానుకోలను సుబ్బారావు, జనసైనికులు పలగని సాయి, మండేలా వెంకటేష్, మక్కె పవన్ కళ్యాణ్, బందారు చైతన్య, రపాక సుమంత్, చిన్నూ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిడి వెంకటేశ్వరరావుని గెలిపిస్తాం: టీవీ రామారావు



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు శుక్రవారం కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసి జనసేన పార్టీ కొవ్వూరు నియోజకవర్గం టీవీ రామారావుని జనసేన నాయకులు మరియు జనసైనికుల సమక్షంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తదుపరి ఇరు నాయకులు మాట్లాడుతూ జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ముప్పిడి వెంకటేశ్వరరావుని ఉమ్మడి కార్యాచరణతో నియోజకవర్గంలో అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించుకొని తీరుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీవీ రామారావు మాట్లాడుతూ తాను కూడా అభ్యర్థి రేసులో ఉన్నా గాని పవన్ కళ్యాణ్ మరియు చంద్రబాబు నాయుడు సంయుక్త నిర్ణయం కొరకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఎటువంటి అలకలు తావు లేవని వివరిస్తూ ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుని తానే దగ్గర ఉండి గెలిపిస్తానని హామీ ఇచ్చారు.

## జనసేన-తెలుగుదేశం ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: పుంగనూరు నియోజకవర్గం, పులిచెర్ల మండలం, జనసేన-తెలుగుదేశం ఉమ్మడి ప్రచారాలు కార్యక్రమంలో ఉమ్మడి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి జనసేన ఇంచార్జ్ చిన్న రాయల్ ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ గుర్తు సైకిల్ 5 మీ అమూల్యమైన ఓటు వేయాలని ప్రార్థిస్తూ ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జావిద్ బాషా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రబాబు, ఎస్సీ సెల్ నాయకులు కెవి రమణ, పులిచెర్ల మండల అధ్యక్షులు చంద్రబాబు, దీపా మోహన్, పుంగనూరు రూరల్ అధ్యక్షులు పాముల హరి, పట్టణ అధ్యక్షులు మణికంఠ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్



శతఘ్ని న్యూస్: రాజోలు, సఖినేటిపల్లి గ్రామానికి చెందిన కీ.శే సోమిశెట్టి సీత జ్ఞాపకార్థం ఆమె మనవలు సోమిశెట్టి సందీప్ ప్రదీప్ వారు ట్రాక్టర్ డీజిల్ మరియు డ్రైవర్ జీతం ధనసహాయంతో శుక్రవారం త్రాగునీరు లేక ఇబ్బందిపడుతున్న గొంది పద్మరాజుగారికాలని మరియు గొంది దుర్గమ్మగుడి ప్రాంత ప్రజలకు జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీటి సరఫరా చేయటం జరిగిందని రాజోలు జనసేన నాయకులు మరియు జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ వ్యవస్థాపకులు నామన నాగభూషణం తెలిపారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ధర్మపురి జనసేన తరఫున చిరు సహాయం



శతఘ్ని న్యూస్: ధర్మపురి మండలం, బుద్దేషపల్లికి చెందిన జాడి మనోహర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత 20 సంవత్సరాలుగా బోధకాలతో బాధపడుతున్నాడు. ఇప్పటికే చాలా డబ్బు ఖర్చు చేసారు. సర్జరీ చేయాలి అని డాక్టర్ చెప్పారట. సర్జరీ చేయడానికి 10 లక్షలు ఖర్చు అవుతుందట. దీనికి ఆరోగ్యశ్రీ వర్తించదు. నిండు పేదరికం. ఇట్టి విషయం తెలుసుకున్న జనసేన కార్యకర్తలు నాయకులు మా వంతుగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ధర్మపురి జనసేన పార్టీ పక్షాన 5000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయం చెప్పగానే స్పందించి దొనతె చేసిన సభ్యులు ఒడ్డేటి కరుణాకర్, సంగనబట్ల వినయ్, ముత్యాల వినోద్, అయ్యోరి సాయి, దొంతమల్ల లక్ష్మణ్ కి కృతజ్ఞతలు. అలాగే ఖర్చుతో కూడుకున్నది కనుక ప్రభుత్వం తరఫున కూడా సహాయం చేసి ఆదుకోవాలి అని కోరుతున్నాము. అలాగే దయచేసి మానవతా వాదులు స్పందించి తోచినంత సహాయం చెయ్యగలరు అని కోరుకుంటున్నాము. ఇప్పుడు మీరు పంపించే ప్రతి రూపాయి వాళ్ళకి చాలా విలువ అయినది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 16 మార్చి 2024




## నాయకర్ సమక్షంలో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: నరసాపురం, జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై నరసాపురం నియోజకవర్గం లక్ష్మణేశ్వరం గ్రామం దేవుని తోటకు చెందిన కేత అశోక్, కొప్పినీడి సురేష్, కుమ్మరిపురుగు చంటి, వేంద్ర రాంబాబు, పెచ్చెట్టి వరప్రసాద్, బొక్కా ఆనంద్ మరియు వారి అనుచరులు దాదాపుగా 100 మంది వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపీకృష్ణ, వాతాడి కనకరాజు, గుబ్బల మార్రాజు, ఒడుగు ఏసు, ఇంటి మురళి, తిరుమాని రత్నం, తిరుమాని పూర్ణచంద్రరావు, మైలా నరసింహ రాజు, కొపనాతి నరసింహ స్వామి, పెమ్మాడి సుధాకర్, పెమ్మాడి కిరణ్ కుమార్ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## జనసేన కుటుంబానికి 5 లక్షల ఆర్థిక భరోసా



శతఘ్ని న్యూస్: పెందుర్తి, గంగవరం, 88 వ వార్డు, పెందుర్తి నియోజకవర్గంలో కొద్ది నెలల క్రితం మరణించిన జనసైనికుడు మోటూరు అప్పారావు కుటుంబాన్ని వార్డ్ ఇంచార్జ్ వబ్బిన జనార్ధన్ శ్రీకాంత్ పరామర్శించడం జరిగింది. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దూరదృష్టితో జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు ఆపద వస్తే కొంత ఆర్థిక భరోసా ఉండాలని ఉద్దేశంతో జనసేన పార్టీ సభ్యులందరికీ క్రియాశీలక సభ్యత్వం ఇన్సూరెన్స్ చేయించి, అది ఈనాడు మా యొక్క వార్డులో జనసేన సభ్యుని కోల్పోగానే మా జాతీయ ప్రధాన కార్యదర్శి నాగబాబు చేతుల మీదుగా మంగళగిరి పార్టీ కార్యాలయంలో 5 లక్షలు రూపాయలు వారి అమ్మ కొండమ్మ ఇవ్వడం జరిగిందని, జనసేన పార్టీ సభ్యులను అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చక్కగా చూసుకుంటారో ఇదొక ఉదాహరణ అని, ప్రజలందరూ కూడా ఇది గమనించి పవన్ కళ్యాణ్ కి మనమందరం సపోర్ట్ చేసినట్లయితే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రజలందరి బాగోగులు చూసుకుంటారు కావున మనందరం పవన్ కళ్యాణ్ నాయకత్వం బలపరిచే విధంగా పనిచేయాలని, మేమందరం కూడా ఈ ఒక కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఉద్దేశంతో స్థానిక నాయకులతో కలసి పరామర్శించడం జరిగిందని వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు మోటూరు కనకరాజు, గంగు నాయుడు, శ్రీను, నరేష్, గోపి, ప్రసాద్, వినోద్, ప్రవీణ్, రాజు, రూపేష్ మరియు జనసైనికులు.

## మళ్ళీ జగన్ రెడ్డి వస్తే ఒక కిడ్నీ, ఒక కన్ను తొలగింపు పథకం అమలు: ఆళ్ళ హరి

శతఘ్ని న్యూస్: గుంటూరు, జగన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వస్తాడేమో అన్న ఊహే ప్రజల్ని భయపెడుతుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. జగన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వస్తే సింగిల్ కిడ్నీ, ఒక కన్ను తొలగింపు పథకాన్ని తొలిరోజే ప్రారంభిస్తాడని ఎద్దేవా చేశారు. ఈ మేరకు సింగిల్ కిడ్నీ – వన్ ఐ తాకట్టులో ఆంధ్రప్రదేశ్ గోడప్రతులను శ్రీనివాసరావుతోటలోని భరతమాత విగ్రహం వద్ద శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ పాలనలో ప్రభుత్వ ఆస్తులన్ని తాకట్టుకి వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సచివాలయంతో పాటూ భవాని ఐల్యాండ్ వంటి వాటిని కూడా తాకట్టు పెట్టిన మహా ఘనుడు జగన్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు ఒక వైపు ఇసుక, మట్టి, మైనింగ్ వంటి సహజ వనరులను వైసీపీ నేతలు పీకలదాకా మింగేసారని మండిపడ్డారు. మళ్ళీ జగన్ వస్తే ప్రజల అవయవాలపై దృష్టి పెడతారని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు అమలు అవ్వాలంటే మనుషులు ఒక కిడ్నీ, ఒక కన్ను ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుందని వైసీపీ నేతలు చెబుతారని పేర్కొన్నారు. ఒక కిడ్నీ లేకపోయినా, ఒక కన్ను లేకపోయినా ప్రజల జీవితాలకు ఏమీ కాదని జగన్ రెడ్డి భావిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ రెడ్డి దుర్మార్గాలు, దాష్టీకాలు పతాక స్థాయికి చేరాయని ఆందోళన వ్యక్తం చేరారు. వైసీపీ అరాచకాల నుంచి రాష్ట్ర ప్రజల్ని కాపాడేందుకే బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని వైసీపీ కబంధ హస్తాల్లోంచి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆళ్ళ హరి అన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లి యువత నాయకులు సోమి ఉదయ్ కుమార్, జనసేన నాయకులు సయ్యద్ షర్ఫుద్దీన్, గద్దం రోశయ్య, కొలసాని బాలకృష్ణ, కోలా అంజి, ఎర్రబోతు శ్రీనివాసు, నాజర్ వలి, స్టూడియో బాలాజీ, టీడీపీ నాయకులు కోలా మల్లి తదితరులు పాల్గొన్నారు.




## ఆత్మీయ ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ




శతఘ్ని న్యూస్: అమెరికాకి చెందిన ఎన్నారై వారు ఆత్మీయ ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టుమిషన్లు తుందుర్రు, గొల్లవాణితిప్ప గ్రామాల్లో సుమారు 70 మందికి అందించడం జరిగింది. వివరాల్లోకి వెళితే అమెరికాకి చెందిన ఆత్మీయ ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. మరి ముఖ్యంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మహిళ సాధికారత లక్ష్యంగా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. దానిలో భాగంగా తుందుర్రు, గొల్లవాణితిప్ప గ్రామాల్లో సుమారు 70 మంది కాపు, ఎస్సి, బీసీ మైనార్టీ మహిళలకు గత 45 రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. వారందరికీ శిక్షణ పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమల రావు(బాబీ) ముఖ్య అతిథిగా జనసేన ఎంపీటీసీలు ఆరేటి వాసు, తాతపూడి రాంబాబు ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మల్లినీడి తిరుమలరావు(బాబి) మాట్లాడుతూ అమెరికాలో ఉద్యోగం చేసుకుంటున్నా కాపు పిల్లలు అందరూ డబ్బులు పోగు చేసి ఆత్మీయ సేవా సంస్థ స్థాపించారని. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. మునుముందు మరిన్ని సేవ కార్యక్రమాలు చెయ్యాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా ఆత్మీయలో ఎంతో హుషారుగా సేవ చేస్తూ, జనసేన పార్టీ ఎదుగుదలకి ఎంతో కృషి చేసి స్వర్గస్తులైన గ్రంధి అనసూయని అందరూ స్ఫురిగా తీసుకోవాలని ఆకాక్షించారు. ఆత్మీయ సేవా సంస్థ జనసేన పార్టీకి మద్దతుగా ఏర్పాటు చేశారని. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించాలని భీమవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగర జనసేన పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతపూడి సర్పంచ్ తిరుమల యామిని దేవి, చేగొండి నాని, కొడవర్తి శివ, కొట్టు సురేష్, పెంటపాటి మురళి, కట్టా నాగేశ్వరరావు, కోయ సూర్యనారాయణ తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే వైసీపీ ప్రలోభాలకు తెర: పెంటేల బాలాజీ



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందే ప్రలోభాలకు తీరతీసిందని, లొంగని వారిపై బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతుందని జనసేనపార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్ పెంటేల బాలాజీ ఆరోపించారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో అధికార వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో వ్యక్తమౌతున్న వ్యతిరేకతను గమనించి, అడ్డదారిలో గెలవాలని ఆ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇందుకు వాలంటీరి వ్యవస్థను వాడుకుంటూ నిర్లజ్జగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండి పడ్డారు. నేరుగా ఎన్నికల కురుక్షేత్రంలో గెలవలేమని తెలిసి, ప్రతి నియోజకవర్గంలోనూ ప్రజలకు ముందే తాయిలాలు పంపిణీ చేస్తున్నారని, ఎవరైనా ప్రశ్నించినా, వారికి వ్యతిరేకంగా మాట్లాడినా పథకాలు తొలగిస్తామని బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారని విమర్శించారు. జనసేన సైనికులు, వీరమహిళలు అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జనసేన పార్టీ పదేళ్ల క్రిందట సిద్ధాంతాలతో ఆవిర్భవించిందో అదే సిద్ధాంతాల కోసం జనసైనికలు, వీర మహిళలు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ జనసైనికుడు పార్టీకోసం శ్రమిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకే జనసేన పార్టీ తెలుగుదేశంతో పొత్తు పెట్టుకుందన్నారు. వైసీపీ ఎన్ని బీరాలు పలికినా, రానున్న ఎన్నికల్లో జనసేన–టీడీపీ–బీజేపీ, పార్టీల కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రజలను రక్షించడం కోసం మూడు పార్టీల కలయిక అవసరమన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని మొదటి నుంచి చెబుతూ వస్తున్న పవన్ కళ్యాణ్ మాటలు నేటికి కార్యరూపం దాల్చుతున్నాయని వివరించారు.